ధర్మమునకే మము దయ గావవే యిక

ధర్మమునకే మము దయ గావవే యిక నిర్మలుడవు నిను నే మెరిగేమా || పల్లవి ||

కాయధారులము కర్మలోలులము మాయ కగపడిన మనుజులము

పాయపు మదమున భ్రమసే మా మనసు నీయెడ దగులై నిలిచీనా || ధర్మ ||

చాపల్యగుణము జడులమన్నిటాను పాపపుణ్య సంబద్ధులము

పైపై గోర్కుల ప్రబలే మా బ్రదుకు యేపనులకు నీకెక్కీనా || ధర్మ ||

అతి ప్రాకృతులము అహంకారులము సతతంబును జంచలులము

హితవుగ శ్రీవేంకటేశ యేలితివి తతితో నీభక్తి తగ మరచేమా || ధర్మ ||

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla